## గణతంత్ర వేడుకలకు లింగంపల్లి యువకుడు

**చౌటకూరు, జనవరి 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగంపల్లిగ్రామానికి చెందిన డప్పుకళాకారుడు బేగరి అరవింద్‌కుమార్ న్యూ ఢిల్లీలో ఎర్రకోటలో జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవవేడుకల్లో పాల్గొనే అరుదైన అవకాశం దక్కించుకున్నాడు. గణతంత్ర వేడుకల్లో పాల్గొని డప్పు కళను ప్రదర్శించనున్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖ పరిధిలోని నాగపూర్, సౌత్ సెంట్రల్ కల్చరల్ జోన్ నుంచి ఉస్తాద్ బస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత ఆందే (అంగడి) భాస్కర్ నేతృత్వంలో ప్రదర్శన ఇవ్వనున్నట్లు అరవింద్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తార డిగ్రీ కళాశాలలో బిఎస్సీ ద్వితీయ సంవత్సంలో విద్యను అర్జిస్తున్న అరవింద్‌కుమార్ గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు ఆహ్వానం అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి వేడుకల్లో పాల్గొనే అవకాశం అరవింద్‌కుమార్‌కు దక్కడం పట్ల కళాశాల బాధ్యులు, గ్రామ సర్పంచ్ బేగరి రాజు, స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు.


ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో పాల్గొననున్న డప్పు కళాకారుడు అరవింద్ కుమార్



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


సీమ ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్న కేధార్‌నాథ్ ఆలయ ప్రధాన అర్చకులు

## సీమ ఆంజనేయస్వామిని దర్శించుకున్న శివస్వామి

**సిర్గాపూర్, జనవరి 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పంచముఖి ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆదివారం కేధార్‌నాథ్ ఆలయ ప్రధాన అర్చకులు శివస్వామి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న శివస్వామిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. కార్య క్రమంలో వాసర్ సర్పంచ్ హనుమంతు, ఆలయ ట్రస్ట్ సభ్యులు విఠల్‌రెడ్డి, సంజీవులు, భక్తులు పాల్గొన్నారు.



## నేత్ర పర్వంగా మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు

**-జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**

**రామచంద్రాపురం, జనవరి 11, ప్రభాతవార్త:** తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దర్శించుకుని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. మల్లన్నస్వామి ఆలయ జాతరోత్సవాల్లో భాగంగా ఆదివారం కళ్యాణమహోత్సవం కనులపండువగా నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలితా సోమిరెడ్డి, రాగం దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, ఆలయ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు, ఐపిఎస్**

**మెదక్ ప్రతినిది, జనవరి 11, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా అక్రమకార్యకలాపాలు శాంతిభద్రతలకుభంగం కలిగించడమే కాకుండా యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు. అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతర వాహన తనిఖీలు, రాత్రి-పగలు గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. పేకాట, కోడి పందాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా డయల్-100 ద్వారా గానీ పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగా తక్షణమే చర్యలు చేపడతామని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆయన హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.


మెదక్ ఎస్పి డివి శ్రీనివాసరావు

### ఉమ్మడి మెదక్ జిల్లాలోని మున్సిపాలిటీలకు

## పార్టీ సమన్వయకర్తల నియామకం

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 11, ప్రభాతవార్త:** జనవరి 12న, సోమవారం నుండి నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఇంచార్జిలతో కలిసి స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసుకోవాలని పార్టీ అధిష్టానం ఆదేశించినట్లు సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు /ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
ఉమ్మడి మెదక్ జిల్లాలోని 17 మున్సిపాలిటీలకు ఎన్నికల సమన్వయకర్తలను నియమించినట్లు ఆయన తెలిపారు .జహీరాబాద్ : దేవి ప్రసాద్, కోహిర్ : ఎం ఏ హకీమ్, సదాశివపేట: సపాన్ దేవ్,సంగారెడ్డి: రాజనర్సు, ఆందోల /జోగిపేట: పట్లోళ్ల నరహరి రెడ్డి,నారాయణఖేడ్: జైపాల్ రెడ్డి,మెదక్ : ఫరూక్ హుస్సేన్,రామాయంపేట: రవీందర్ రెడ్డి,దుబ్బాక: భూపేష్ .గజ్వేల్: రాధాకృష్ణ శర్మ, తూప్రాన్: సంపత్ రెడ్డి,నర్సాపూర్: వెంకట్ రామ్ రెడ్డి గారు, ఎంఎల్సీ.జిన్నారం: పాల సాయిరాం,గుమ్మడిదల: పట్నం మాణిక్యం గడ్డపోతారం : సోమిరెడ్డి ఇస్నాపూర్: ఎర్రోళ్ల శ్రీనివాస్ ఇంద్రేశం: రంగినేని అభిలాష్‌రావులను నియమిచ్చినట్లు ఆయన తెలిపారు.




జిల్లా స్థాయి జన సేవ దళ్ శిక్షణ దృశ్యం

## దోపిడీ రహిత సమాజమే సిపిఐ లక్ష్యం

**- సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్**

**హుస్నాబాద్ టౌన్, జనవరి 11, ప్రభాతవార్త:** దోపిడీ రహిత సమాజమే సిపిఐ లక్ష్యం అని ఆ పార్టీ సిద్ధిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి జన సేవ ధళ్ శిక్షణ శిభిరానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన ఆయన ఆరుణ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ దేశంలో దోపిడీ రహిత సమాజం, అంతరాలు లేని సమసమాజమే సిపిఐ పార్టీ లక్ష్యమని సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా పార్టీ శ్రేణులు రాజకీయ సైద్ధాంతిక శిక్షణ పొందాలన్నారు. భారత గడ్డపై సిపిఐ వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ శత జయంతి ఉత్సవాల ముగింపు సభలు ఈనెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలోని జరగనున్నాయని ఈ సభలకు 40 దేశాల ప్రతినిధులు, 5 లక్షల మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు హాజరుకానున్నట్లు వివరించారు. ఈ సభల్లో దేశ, రాష్ట్ర రాజకీయాలపై భవిష్యత్తు పోరాట కర్తవ్యాలపై చర్చించి పార్టీ పోరాట కార్యాచరణ రూపొందిస్తారన్నారు. కార్యక్రమంలోజన సేవ ధల్ తెలంగాణ రాష్ట్ర ఇన్ స్ట్రక్టర్ గోసిక మోహన్, పార్టీ శ్రేణులు శంకర్, సత్యనారాయణ, లక్ష్మణ్, అందె అశోక్, జేరిపోతుల జనార్ధన్, కోహెడ మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, బెజ్జంకి మండల కార్యదర్శి రూపేష్, పద్మ, జనగాం రాజకుమార్, రామగళ్ల నరేష్, శేఖర్‌తో పాటు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

**చిన్నశంకరంపేట, జనవరి 11, ప్రభాతవార్త:** షార్ట్ సర్క్యూట్‌తో నివాసిత పూరిగుడిసె దగ్ధం అయిన సంఘటన మండల పరిధి ఎర్రగుంట పంచాయతీ నాగులమ్మ తండాలో ఆదివారం చోటు చేసుకుంది. తండాకు చెందిన కాట్రోత్ రవి, అతని కుటుంబసభ్యులు కూలి పనులకు వెళ్లగానే వారి పూరిగుడిసే నుండి పొగలు రావడం గమనించిన స్థానికులు రవికి సమాచారం అందించి మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో నిత్యావసర సరుకులతో పాటు దుస్తులు, ఆధార్,రేషన్ కార్డులతో పాటు సర్టిఫికెట్లు అగ్నికి పూర్తిగా కాలిపోయాయి. విద్యుత్తు బోర్డు నుండి మంటలు రావడంతో గుడిసెకు నిప్పు అంటుకుందని, సుమారు లక్ష రుపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు రవి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని రవి కోరాడు.


నాగులమ్మ తండాలో విద్యుదాఘాతంతో పూరిగుడిసే దగ్ధమైన దృశ్యం

# గుమ్మడిదల పురపాలికలో ..
# రిజర్వేషన్లపై ఉత్కంఠ



**గుమ్మడిదల, జనవరి 11, ప్రభాతవార్త :** గుమ్మడిదల నూతన పురపాలికలో వార్డు రిజర్వేషన్ల ప్రక్రియపై రాజకీయ వర్గాలు, ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. తాజా ఓటర్ల జాబితా ప్రకారం పురపాలిక పరిధిలో మొత్తం 23,876 మంది ఓటర్లు ఉండగా, అందులో మహిళా ఓటర్లు 11,878 మంది, పురుష ఓటర్లు 11,998 మంది ఉన్నారు. 22 వార్డులకు గాను మహిళా ఓటర్ల సంఖ్య దాదాపు సమానంగా ఉండటంతో మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన వార్డుల కేటాయింపుపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. రిజర్వేషన్ విధానం ప్రకారం ఎస్సి, ఎస్టి, బిసి, మహిళా రిజర్వేషన్లతో పాటు జనాభా ప్రాతిపదికన వార్డుల విభజన జరగనుంది. ఈ నేపథ్యంలో ఏ వార్డు ఏ వర్గానికి రిజర్వ్ అవుతుందన్న అంశంపై ఆశావహులు తీవ్రంగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ వర్తించే వార్డులు ఏవన్నది స్పష్టత రాకపోవడంతో రాజకీయ చర్చలు జోరందుకున్నాయి. పురపాలిక అధికారులు త్వరలోనే అధికారికంగా రిజర్వేషన్ల జాబితాను ప్రకటించే అవకాశముందని సమాచారం. ఆ తర్వాతే ఆశావహుల వ్యూహాలు, రాజకీయ సమీకరణాలు స్పష్టత పొందనున్నాయి. అంతవరకు గుమ్మడిదల పురపాలికలో రిజర్వేషన్లపై ఉత్కంఠ కొనసాగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.
ఆశావహుల్లో పెరుగుతున్న టెన్షన్ – గుమ్మడిదలలో రాజకీయ హీట్ గుమ్మడిదల పురపాలికలో వార్డు రిజర్వేషన్ల ప్రకటనకు ముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇప్పటికే ఆశావహులు ప్రతి వార్డు ఓటర్ లిస్టులను చేతబట్టి లోతుగా పరిశీలిస్తూ, తమ వార్డుకు ఏ రిజర్వేషన్ వస్తే ఎవరు బరిలో ఉండాలి అనే అంశంపై లెక్కలు వేసుకుంటు న్నారు.
నేనంటే నేను అంటూ ఒకరితో ఒకరు పోటీ పడుతుండటంతో ఆశావహుల్లో టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎస్సి, ఎస్టి, బిసి, మహిళా రిజర్వేషన్లు ఏ వార్డుకు వర్తిస్తాయన్న అంచనాలపై రోజుకో కొత్త చర్చ జరుగుతోంది. కొందరు తమకు అనుకూలంగా రిజర్వేషన్ వస్తుందన్న నమ్మకంతో ముందస్తు ప్రచారానికి కూడా సిద్ధమవుతుండగా, మరికొందరు రిజర్వేషన్ మారితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై వ్యూహాలు రచిస్తున్నారు. ఈ పరిణామాలతో గుమ్మడిదల పురపాలిక పరిధిలో రాజకీయ చర్చలు జోరందుకున్నాయి. అధికారికంగా రిజర్వేషన్ల జాబితా విడుదలయ్యే వరకూ ఆశావహుల్లో ఈ టెన్షన్ తగ్గేలా కనిపించడం లేదని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.
చైర్మన్ రిజర్వేషన్‌పై ఉత్కంఠ – గుమ్మడిదలలో ఆశావహుల పోటీ గుమ్మడిదల పురపాలికలో చైర్మన్ పదవి రిజర్వేషన్‌పై ఉత్కంఠ రోజురోజుకు పెరుగుతోంది. చైర్మన్ రిజర్వేషన్ బీసీగా వస్తే, కాంగ్రెస్ పార్టీ నుంచి పుట్ట నర్సింగరావు, సురభి నాగేందర్ గౌడ్, జయశంకర్ గౌడ్, అన్నారం మాజీ సర్పంచ్ తిరుమల వాసు,గోవర్ధన్ గౌడ్‌లు బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అదే విధంగా జనరల్ వస్తే, మద్ది ప్రతాపరెడ్డి, మద్ది వీరారెడ్డి, మూడు చింతల నరేందర్ రెడ్డి, ఇందుల సురేందర్ రెడ్డి,ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇక బీఆర్ఎస్ పార్టీ నుంచి బీసీ రిజర్వేషన్ వస్తే తుపాకుల రాజు, మేడిపల్లి మురళి, ఆకుల సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి వేణు, హుస్సేన్ లు చైర్మన్ పదవికి పోటీ పడేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. అదే జనరల్ రిజర్వేషన్ వస్తే చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,సద్ది విజయ భాస్కర్ రెడ్డి. ఆలేటి శ్రీనివాస్ రెడ్డి లు బరిలో ఉండే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ ప్రకటన కోసం అన్ని పార్టీల ఆశావహులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అధికారికంగా రిజర్వేషన్ ఖరారైన తర్వాతే గుమ్మడిదల పురపాలికలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా స్పష్టత పొందనున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనాటికి ఉత్కంఠ భరితంగా సాగుతున్న గుమ్మడిదల మున్సిపాలిటీ రాజకీయం ఎన్నికలతో ముగియనుంది.

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొన్న అక్షయ

**గజ్వేల్, జనవరి 11 (ప్రభాతవార్త):** రాజస్థాన్ రాష్ట్ర చిత్తూర్‌ఘర్‌లో ఈనెల 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని అక్షయ పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అక్షయను పాఠశాల ప్రధానోపాధ్యాయునితో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు.


జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని అక్షయ

## జాతీయ రహదారి ఫ్లైఓవర్ వంతెనపై ఆర్టీసి బస్సులు

**-స్పందించని హైద్రాబాద్ డిపో-2 మేనేజర్**

**అల్లాదుర్గం, జనవరి 11, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని నేషనల్ హైవే వంతెనపై నుంచి ఆర్టీసి బస్సులు వెళుతుండటంతో ప్రయాణీకులు పాట్లు పడాల్సి వస్తున్నా ఆర్టీసి అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేస్తుండటంతో మహిళలు పెద్ద సంఖ్యలో బస్సులో ప్రయాణం చేస్తున్నారని ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అవసరం లేదు. మహిళలు తమ బస్సులో ఎక్కువగా ఎక్కుతున్నారని గ్రహించిన హైద్రాబాద్-2 డిపోకు చెందిన బస్సును అల్లాదుర్గంలోని సర్వీసు రోడ్డు నుంచి కాకుండా ఫ్లైవర్ బ్రిడ్జిపై నుంచి వెళుతుండటంతో ప్రయాణీకులు అసౌకర్యానికి గురవుతున్నారు. తాము బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నా తమ బస్సు టికెట్లకు సంబంధించిన డబ్బులను తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసికి చెల్లిస్తోందని, అలాంటప్పుడు తమకు బస్సుల్లో ఎక్కకుండా కుట్రలు పన్నడం ఆర్టీసి అధికారులకు తగదని మహిళలు హెచ్చరిస్తున్నారు. తమ వల్లే ఆర్టీసి ఆదాయం పెరిగిందన్న నిజాన్ని ఆర్టీసి అధికారులు గుర్తించి అదనంగా బస్సులు నడపాలని మహిళలు సూచి స్తున్నారు. హైద్రాబాద్ డిపో అధికారులకు బస్సులు ఫ్లైవ్ పై నుంచి వెళుతున్న విషయంపై వివరణ కోరేందుకు ప్రభాతవార్త ప్రయత్నించినా డిపో అధికారులు స్పందించకపోవడం విస్మయాన్ని కల్గిస్తోంది. ఆర్టీసి ఎండి



## సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తే తీవ్ర పరిణామాలు

**బిఆర్ఎస్ నాయకులు**

**సిద్దిపేట ప్రతినిధి, జనవరి 11 ,ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా రద్దు చేస్తే జిల్లాను ఎలా కాపాడుకోవాలో ఈ ప్రాంత ప్రజలకు తెలుసునని బిఆర్ఎస్ నాయకులు వేలేటీ రాధాకృష్ణశర్మ, గంజభీంకర్ మోహన్‌లాల్, కాముని శ్రీనివాస్, ఎడ్ల సోమిరెడ్డి.సాయిరాంలు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సిద్దిపేట జిల్లా ఎన్నో ఏళ్ల కళ అని ఆ కళను ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో నెరవేర్చిన ఘనత కెసిఆర్,హరీష్‌రావులకు దక్కుతుందన్నారు. 1983లో అప్పటి తెలుగుదేశం అధినేత స్వర్గీయ ఎన్టీఆర్‌కు సిద్దిపేటను జిల్లాగా ఏర్పాటు చేయాలని సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్‌లో కెసిఆర్ వినతి పత్రం ఇచ్చారని వినతి పత్రం ఇచ్చిన చేతులతోనే కెసిఆర్ సిద్దిపేటను జిల్లాగా ఏర్పాటు చేశారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి కెసిఆర్, హరీష్‌రావుల మీద కుట్రతో జిల్లాను రద్దు చేయాలని చూస్తే ప్రజలు తిరగబడుతారని హెచ్చరించారు. జిల్లా మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్‌గౌడ్ హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలుపుదామని చెప్పడం సరికాదన్నారు. సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు. సిద్దిపేట జిల్లాను రద్దు చేసే ఆలోచన ఉంటే వెంటనే మానుకోవాలన్నారు. సిద్దిపేట జిల్లా రద్దుపై ప్రజలలో నెలకొన్న ఆందోళనలను నివృత్తి చేయాల్సిన అవసరం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఉందన్నారు. జిల్లా రద్దుపై స్పష్టత ఇవ్వకుంటే మంత్రులను, ఎమ్మెల్యేలను జిల్లాలో తిరగనివ్వమని హెచ్చరించారు.


విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## రేణుక ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు: జనవరి 11, ప్రభాత వార్త :** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరు మండలం భానూరు గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర, కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. గత దశాబ్ది కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో రెండు వందలకు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ శాంతయ్య, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకటరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే దృశ్యం

### భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు, జనవరి 11, ప్రభాత వార్త :** పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం, జాతర మహోత్సవంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, వెంకన్న, రాజు, నరసింహ రెడ్డి, బలరాం, నాగరాజు, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

**మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు**

**మిరుదొడ్డి, జనవరి 11,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు సూచించారు. మండల కేంద్రంలోని రామలయ కళ్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ ఎలముల మహేశ్వరి దేవరాజు విజ్ఞప్తి మేరకు మండల కేంద్రంలో నాలుగు హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తానని రామాలయ కళ్యాణ మండపం అభివృదికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. బస్టాంటు అభివృద్ధితో పాటు ఎక్ఛేంజ్ నూతన భవనం, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అంతకు ముందు ఎంపి రామాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అమర్ కడారి యాదగిరి, కనకరాజు, రమేష్‌లతో పాటు కానుగంటి శ్రీనివాస్, తోట కమలాకర్‌రెడ్డి, తోట అంజిరెడ్డి, ఇండియన్ గ్యాస్ డీలర్ పోచయ్య, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, లబ్దిదారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

## ముగ్గులకు సంస్కృతి సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, జనవరి 11, ప్రభాత వార్త :** ముగ్గులకు హిందూ సంస్కృతి సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత ఉందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్, శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మహిళల కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పండగ విశిష్టతను ప్రతిబింబించేలా ముగ్గులు వేయడం పట్ల ఆయన మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోటీలలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాలనీ అధ్యక్షులు అంజిరెడ్డి, షకీల్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## తాత అడుగుజాడల్లో మనుమడు

**గజ్వేల్, జనవరి 11 (ప్రభాతవార్త):** లక్షల రూపాయల వేతనం వదులుకొని రాజకీయాలకు అతీతంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో సేవలందిస్తూ తాత, తండ్రి స్ఫూర్తితో ఫ్రెండ్స్ ఫర్ యు (ఎఫ్‌ఎఫ్‌యు)ను ఏర్పాటుచేసి ఎనలేని సేవా కార్యక్రమాలు కొన సాగిస్తున్న నేత, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎన్‌.సి.సంతోష్ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రేసులో పోటీకి సిద్ధమవుతున్నట్లు ప్రచారం కొనసాగుతుంది. మున్సిపాలిటీ ప్రజలకు గత శతాబ్ద కాలం నుండి నిరంతరం అందుబాటులో ఉంటూ ఎఫ్‌ఎఫ్‌యు సంస్థ ద్వారా సేవలందిస్తుండగా తాత దివంగత మాజీ ఎంపిపి రాజయ్య, తండ్రి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌.సి.రాజమౌళి గుప్తల స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం ఎన్నికల బరిలో దిగుతున్నట్లు సమాచారం. పదవులు, అధికారం కోసం కాకుండా పేదల సంక్షేమం కోసం రాజకీయాల్లోకి వస్తున్నట్లు తెలిసింది. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో తనదైన శైలిలో పనిచేస్తూ నిరంతరం బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. తన తండ్రి మున్సిపల్ చైర్మన్ పదవిలో ఉన్నా సైతం సామాన్య కార్యకర్తలా పేద ప్రజల పక్షాన సంతోష్ నిలబడ్డారు. గత ఐదు సంవత్సరాల నుండి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సారథ్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌.సి.రాజమౌళి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని దేశంలో ఎక్కడా లేనివిధంగా మున్సిపాలిటీని తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కింది. ప్రస్తుతం జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో చదువుకున్న యువత పోటీ చేయడానికి ముందుకు వస్తున్నట్లు తెలుస్తుంది. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రేసులో ఉన్న ఎన్‌.సి.సంతోష్‌కు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ఆయనకు అనుకూలంగా ప్రచారం కొనసాగిస్తున్నట్లు తెలిసింది. 20 వార్డుల్లో ఏ వార్డు నుండి అయినా పోటీ చేయడానికి సైతం ఎన్‌.సి.సంతోష్ సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో ఉన్న 20 వార్డులు పెరుగుతాయని అంచనా వేసిన నాయకుల ఆశలు తలకిందులు కావడంతో 20 వార్డుల్లో చైర్మన్ అభ్యర్థిగా ఎవరు ఉంటారనేది అయోమయ పరిస్థితిలో నాయకులు ఉన్నారు.


విద్యార్థులకు దుస్తులను అందజేస్తున్న ఎన్‌.సి.సంతోష్ (ఫైల్)

## శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు

**జిన్నారం, జనవరి 11, ప్రభాత వార్త :** శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు.
అన్ని తరగతుల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ కొత్వాల్ హరిక్రిష్ణా రెడ్డి మార్గదర్శకత్వంలో, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు మేనేజ్‌మెంట్ సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. విద్యా ర్థులు సంప్రదాయ వస్త్రధారణ, రంగ వల్లులు, చిత్రలేఖనం, రైతుల ప్రాముఖ్యత ను చాటిచెప్పే నాటికలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. రైతు ప్రాధాన్యత, భారతీయ సంస్కృతి విలువలు విద్యార్థులకు తెలియజేయడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.


సంక్రాంతి సంబరాలు



వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి: వేముల రామకృష్ణ

**హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త :** వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని బిసి విద్యార్థి జెఎసి చైర్మన్ వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం రాజేంద్రనగర్‌లో వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 219 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వడ్డె ఓబన్న చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వేముల రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిపై పోరాటం చేసిన యోధుడు వడ్డే ఓబన్న అన్నారు. సైన్యానికి సైన్యాధిపతిగా వీరోచితమైన పోరాటం చేశారు.. ఈ కార్యక్రమంలో కొమర శంకర్, కొమ్మర గణేష్, వేముల రమేష్, దండుల బాబు, కొమర బాబు, కుమ్మరి రవి, దనుగుల శ్రీనివాస్, దీపక్, జగదీష్, మహేష్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుల్లో దేశభక్తి, దైవభక్తిని పెంపొందించాలి: స్వామిగౌడ్



మన్నెశ్రీ భజన కీర్తనల పుస్తకావిష్కరణ చేస్తున్న స్వామిగౌడ్, రామకృష్ణ

**హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ హరిహర క్షేత్రంలో మన్నెశ్రీ భజన కీర్తనలు పుస్తకావిష్కరణ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్, భీమ్ అర్జున్‌రెడ్డి, తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ, మన్నె మహాత్మరావు తదితరులు పాల్గొన్నారు. గాయకునుగా ఇప్పటివరకు 13 ఆధ్యాత్మిక పుస్తకాలను రచించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఆయన తను చిన్ననాటి నుంచి రాసిన 2000లకు పైన భజన ఆధ్యాత్మిక తత్వ గీతాల్లో నుంచి ప్రజాధరణ పొందిన 108 పాటలు మన్యశ్రీ భజన కీర్తనలు ఈ కార్యక్రమంలో వై.శ్రీధర్ బాలరాజు ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, సతీష్ కుమార్, ఎన్ కృష్ణ ,డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణలో ప్రభుత్వం విఫలం: మహేష్ అగర్వాల్



పశువులకు పచ్చగడ్డి దాణా, ఖనిజ మిశ్రమాన్ని పంపిణి చేస్తున్న మహేష్ అగర్వాల్

**హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రతి గోశాలకు 5 ఎకరాల భూమిని కేటాయించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లయన్స్ ఇంటర్నేషనల్ 320డి జంతు సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడలోని గణేష్ గోశాలలో పశువులకు పచ్చగడ్డి దాణాతో పాటు ఖనిజ మిశ్రమాన్ని ఆయన పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గోశాలల నిర్వహణ కోసం ఎన్ని చెప్పినా అందులో ఏ ఒక్కటీ సరిగ్గా అమలు కావడం లేదన్నారు. గోవులను రక్షించడంలో ప్రభుత్వం విఫలమైందని, దుస్థితికి సీఎం రేవంత్‌రెడ్డే కారణమని ఆరోపించారు. ఉచితమందుల పంపిణీ జరగడం లేదన్నారు. పశువుల పెంపకాన్ని ప్రోత్సహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గోవధ నిషేధ చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ జంతు సంక్షేమ విభాగం చైర్మన్ ప్రేమచంద్ మునోత్, రితేష్ జాగీర్దార్, పంకజ్ కుమార్ అగర్వాల్, ఓంప్రకాష్, బర్కత్‌అలీ పాల్గొన్నారు

## సంస్కృతి సాంప్రదాయాలు భవిష్యత్తు తరాలకు చేరాలి



సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న మహిళలు

**చిక్కడపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త) :** బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాల సంక్రాంతి ఆదివారం సంబరాలు అంబరాన్నంటాయి. కళాశాలలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని విద్యార్థులు అధ్యాపకులు సాంప్రదాయ వస్త్రధారణతో, భోగిమంటలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చారి, కళాశాల సిఈఓ ప్రొఫెసర్ లింబాద్రి హాజరై అధ్యాపకులుకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బసవన్నలు హరిదాసుల కీర్తనలు విద్యార్థుల కోలాటాలు అలరించాయి.గ్రామీణ సంస్కృతిని పెంపొందించే వేషధారణతో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అలరించాయి. మన సంస్కృతి సాంప్రదాయాలు భవిష్యత్తు తరాలకు చేరాలన్నదే ఈ కార్యక్రమాల ఉద్దేశమని ప్రిన్సిపల్ డాక్టర్ మట్ట శేఖర్ అన్నారు వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, డైరెక్టర్ ప్రొఫెసర్ యాదగిరి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి : బుచ్చిరాజు



మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బుచ్చిరాజు

**హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పదవీ విరమణచేసి హైదరాబాద్‌లో నివసిస్తున్న ఏపీ పెన్షనర్ల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి టీ.ఎం.బీ బుచ్చిరాజు డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలు నేటికీ పరిష్కారానికి నోచుకోలేదన్నారు. పెండింగ్లో ఉన్న గీవెన్సులు పరిష్కరించాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, జనవరి 11 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని,అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకని ప్రయోజనం పొందాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 14 కుటుంబాలకు మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీగణేష్ అందజేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు సిఎం సహాయ నిధి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అగ్రరాజ్యాల ఆధిపత్య నియంత్రణకు చిన్న దేశాలు ఏకంకావాలి

## మాజీ న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి




మాట్లాడుతున్న జస్టిస్ రాధారాణి

**హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త**

దేశాలలోని చమురు వనరులు, డాలర్లపైన అగ్ర రాజ్యాల ఆధిపత్యం, నియంతృత్వం కొనసాగదని, దీనికి వ్యతిరేకంగా చిన్న దేశాలన్నీ ఏకమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్, హైకోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి అన్నారు. ప్రపంచ శాంతికి దేశాల మధ్య సహకారం అత్యవసరమని, ప్రపంచీకరణ నేపథ్యంలో ఒకరి సహకారం లేకుండా ఏ దేశం ఒంటరిగా మనుగడ సాగించలేదన్నారు. భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం" (ఇస్కఫ్)రాష్ట్ర రెండవ మహాసభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ జి.రాధారాణి మాట్లాడుతూ శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ తలెత్తిన సంక్షోభాలను ఉదాహరణగా చూపుతూ ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతామని అగ్రరాజ్యాలు తమ ఆర్థిక, రాజకీయ ఆధిపత్యం కోసం ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. ఒక దేశ అధ్యక్షున్ని ఆ దేశానికి వచ్చి తీసుకుపోవడం ప్రపంచాన్ని షాక్ గురిచేసిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో జరుగుతున్న అంతర్యుద్ధాలు, రాజకీయ అస్థిరత పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. నాటి ప్రధాని జవహర్ నెహ్రూ ప్రవేశపెట్టిన అలీన విధానం వల్ల అనేక ఆసియా, ఆఫ్రికా దేశాలు ఏకమై తమ ఉనికిని చాటుకున్నాయని గుర్తు చేశారు. అలీన విధానాన్ని అనుసరించి ప్రపంచానికే భారతదేశం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇస్కఫ్ నేషనల్ ప్రీసిడియం మెంబర్, మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అగ్రరాజ్యాల పెత్తనం, సామ్రాజ్యవాద పోకడలు పెరిగిపోతున్నాయని, వీటిని ఎదుర్కోవడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. వెనిజులాలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అధ్యక్షున్ని అరెస్ట్‌చేయడం సిగ్గుచేటన్నారు. క్యూబా, గ్రీన్‌లాండ్‌ను అమెరికా బెదిరిస్తున్నదని, భారతదేశం పైనా అదనపు పన్నుల రూపంలో ఒత్తిడి తెచ్చే ప్రయత్నం జరుగుతోందని, అయినప్పటికీ భారత్ ఎన్నడూ ఎవరికీ తలవంచలేదని అజీజ్ స్పష్టం చేశారు.

ఆర్‌టిఏ మాజీ జెటిసి సి.ఎల్.ఎన్. గాంధీ, మాట్లాడుతూ సోవియేట్ యూనియన్ భారతదేశం స్నేహ సంబంధాలు కొనసాగించిందని, ఆ సంప్రదాయాన్ని ఇస్కఫ్ కొనసాగించాలని కోరారు.ఈ సభలో ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గోపాల్, ప్రధాన కార్యదర్శి అరుణ్ రాజశేఖర్, కడారి ప్రభాకర్ రావు న్యాయవాది బొమ్మెర రామ్మూర్తి పాల్గొన్నారు.



సత్తాచాటిన యువ క్రీడాకారులు

## హైదరాబాద్‌లో వరల్డ్ జూనియర్ 10కె రన్

### ఫిబ్రవరి 1న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహణ

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త :** వరల్డ్ జూనియర్ 10కే రన్‌కు హైదరాబాద్ ఆతిథ్యమిస్తోంది. వచ్చే నెల 1వ తేదీన గచ్చిబౌలి స్టేడియంలో ఈ రన్‌ను నిర్వహిస్తున్నారు. ఆదివారం గచ్చిబౌలిలోని బొటానికల్ గార్డెన్స్‌లో ఆసియా క్రీడల మెడలిస్ట్, ప్రముఖ అథ్లెట్ అగసర నందిని ఈ రన్ పోస్టర్‌ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌లో తొలిసారి పిల్లల కోసం ఈ టైమ్డ్ రన్‌ను నిర్వహిస్తుండడం గొప్ప విషయమన్నారు. పిల్లలకు బాల్యం నుంచే క్రీడలపై ఆసక్తి, ఫిట్‌నెస్‌పై శ్రద్ధ కలిగించడానికి ఇలాంటి రన్‌లు బాగా ఉపయోగపడతాయని చెప్పింది. రన్‌లో తల్లిదండ్రులు తమ పిల్లలను భాగస్వాములను చేయాలని కోరింది. అనంతరం రన్‌ను నిర్వహిస్తున్న స్పాటిఆన్ సంస్థ సీఈఓ రోహిత్ మిశ్రా మాట్లాడుతూ అండర్3 నుంచి అండర్18 వయసు మధ్య పిల్లలు ఈ రన్‌లో పాల్గొనవచ్చనని తెలిపారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం వద్ద ఈ రన్‌ను నిర్వహిస్తున్నామని, ఇందులో 84 ప్రైజ్ కేటగిరీలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొటానికల్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా భరత్ రెడ్డి, రన్ క్యూరేటర్ రుచి శర్మ తదితరులు పాల్గొన్నారు. మీరు, రియాన్, సిల్వర్ ఓక్స్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ కొల్లూరు, పటాన్‌చెరువ్, అక్షర ఇంటర్నేషనల్ స్కూల్స్‌తో పాటు పలువురు విద్యార్థులు ఈ రన్‌లో పాల్గొంటున్నారు. ఆసక్తి గల వారు ఈ నెంబర్లకు 97848 37056, 97040 26666 ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు.

## టోల్‌గేట్ వద్ద వాహనాలకు ఉచితంగా ప్రవేశం కల్పించాలి

### కుమార్‌చౌదరియాదవ్

**సైఫాబాద్, జనవరి 11 ప్రభాతవార్త:** కోట్లాది మంది తెలుగు ప్రజలకు అత్యంత ముఖ్యమైన పండుగ సంక్రాంతి పర్వదినమని, హైదరాబాద్ నగరం ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు సొంత ఊళ్ళకు వెళుతున్న నేపథ్యంలో టోల్‌గేట్ల వద్ద ఉచితంగా ప్రవేశం కల్పించాల్సిన అవసరంఉందని సమైక్యాంధ్ర ప్రదేశ్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కుమార్‌చౌదరియాదవ్ కోరారు. ఇటీవల కేంద్ర రవాణా శాఖ మంత్రి గడ్కరి టోల్‌గేట్ల వద్ద ఉచిత ప్రవేశానికి సంబంధించి జీవోను విడుదల చేస్తామని చెప్పి ఇంతవరకు విడుదల చేయక పోవడం సమంజసం కాదన్నారు. ఇప్పటికే లక్షలాది వాహనాలు టోల్‌గేట్లకు ఫీజులు చెల్లించి వెళ్ళిపోయాయని, ఇప్పటికైనా కే ంద్ర ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్‌లలో ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ఈ మాత్రం సహకారం అందించక పోవడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో ఇద్దరూ కేంద్ర మంత్రులు ఉన్నారని వారితోపాటు తెలంగాణ, ఏపి రవాణా శాఖ మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకైనా ఉచిత ప్రవేశానికి అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## ముగిసిన త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

**చిక్కడపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త) :** ప్రఖ్యాత సంగీత గురువు మల్లాది ఉష బృంద సభ్యులతో కలిసి త్యాగరాజస్వామి విరచిత పంచ రత్న కీర్తనలను రామునిపై ఇతర సంకీర్తనల ను సుమధుర లయ స్వర రాగ తాళ బద్ధంగా గానంచేసి శ్రోతలను తన్మయులను చేశారు. ఆదివారం శ్రీత్యాగరాయ గానసభలోని సంగీత నాట్య కళా వేదికపై గానసభ నిర్వాహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరుగుతున్న త్యాగరాజస్వామి ఆరాధన కార్యక్రమంలో చివరిరోజు ఆదివారం మల్లాది ఉష తన శిష్య బృందం తో గోష్టి గానం చేశారు ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ మాట్లాడుతూ వాగ్గేయ కారులు రచనలు జాతి సంపద అన్నారు ఈ సంపద ను ముందు తరాలకు అందించడానికి సాంస్కృతిక స్వచ్ఛంద సంస్థలు తరచూ ఇట్టి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు గాన సభ విశేషం గా సంగీత నృత్య తెలంగాణ జాన పద కళలకు వేదిక కల్పించడం అభినందనీయ మన్నారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై గురువును ముఖ్యఅతిథి సత్కరించి శిష్యులకి గానసభ యోగ్యతాపత్రాలు బహుకరించారు

## మున్సిపల్ ఎన్నికల బరిలోకి డిబిపి సిద్ధం

**సైఫాబాద్, జనవరి 11 ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న జడెపిటిసి, ఎంపిటిసి, మున్సిపల్, కార్పోరేషన్‌లు, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు ఎన్నికల భరీలోకి దిగుతారని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు అగ్గిపెట్టె గుర్తుపై పోటీ చేస్తారన్నారు. ఈ మేరకు ఆదివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే అనేక మున్సిపాలిటీలకు, కార్పోరేషన్‌లకు ఎన్నికలు జరగకపోవడంతో పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించకుండా చోద్యం చూస్తున్నాయని, ప్రతిపక్ష పార్టీలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ప్రధాన దోపిడీ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలను ప్రజలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికలపై తీసుకోవాల్సిన చర్యలపై ఎన్నికల కమిషన్ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మోహనరావు, గణేష్, నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్




సత్తాచాటిన యువ క్రీడాకారులు

## హైదరాబాద్ ఈక్వెస్ట్రియన్ సెంటర్ క్రీడాకారుల సత్తా

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త :** రాష్ట్ర, జాతీయస్థాయి ఈక్వెస్ట్రియన్ పోటీల్లో సత్తాచాటిన ద హైదరాబాద్ ఈక్వెస్ట్రియన్ సెంటర్ (టీహెచ్ ఈసీ) క్రీడాకారులను ఆ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ నరసింహారెడ్డి, ప్రముఖ సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్ సత్కరించారు. ఆదివారం అజీజ్‌నగర్‌లోని ఈ అకాడమీలో ఇటీవల జరిగిన రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అకాడమీ ప్రతినిధులు లెఫ్టినెంట్ కల్నల్ వివేక్ సుంకరి, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ హాక్స్‌లో శ్రీ తారాకకు కాంస్యం, డ్రెస్సేజ్ లో మైత్రి ప్రసన్నకు కాంస్యం, షో జంపింగ్ 80 సెం.మీ ఓపెన్ కేటగిరీ పిల్లి సూర్య ప్రకాష్‌కు కాంస్యం, టాప్ స్కోర్ షో జంపింగ్ ఓపెన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ వివేక్ సుంకరికి కాంస్యం, టెంట్ పెగ్గింగ్ వివేక్ సుంకరికి రజతం, జాతీయ ఈక్వెస్ట్రియన్ చాంపియన్‌షిప్ (ప్రిలిమినరీ) షో జంపింగ్‌లో హైదర్ అలీకి స్వర్ణం, టీమ్ జూనియర్ జాతీయ ఈక్వెస్ట్రియన్ పోటీ షో జంపింగ్‌లో హైదర్ అలీకి కాంస్యం, సౌత్ జోన్ జూనియర్ జాతీయ ఈక్వెస్ట్రియన్ షో జంపింగ్‌లో అలీషాకి రజతం లభించాయి.

## న్యాయవాద వృత్తిలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### విశ్రాంత న్యాయమూర్తి నవీన్‌రావు

**చిక్కడపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :** న్యాయవాద వృత్తిలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని విశ్రాంత హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళా భవన్‌లో అరోరా న్యాయ కళాశాలల స్నాతకోత్సవ వేడుక ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె. శశి కాంత్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ నవీన్‌రావు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలోకి వచ్చినవారంతా నైతికతకు పెద్దపీట వేయాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో న్యాయ విద్యను పూర్తి చేసుకున్న డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు పట్టాలను అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను, బంగారు పతకాలను అందజేశారు. ప్రొఫెసర్ కె.శశికాంత్ మాట్లాడుతూ విద్యాసంస్థల నుండి బయటకు వెళ్తున్న విద్యార్థులు కేవలం పట్టా పొందిన గ్రాడ్యుయేట్లుగానే కాకుండా, సమాజంలో మార్పుతెచ్చే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా న్యాయవాదులు సాంకేతికతను మరియు నూతన చట్టాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. సీనియర్ అడ్వకేట్ డాక్టర్ వెంకట్ రెడ్డి దొంతిరెడ్డి, విశ్రాంత డిప్యూటీ లేబర్ కమిషనర్ డాక్టర్ నిర్మల్‌కుమార్‌ప్రసాద్, అరోరా గ్రూప్ చైర్మన్ అనుదీప్ అరోరా, సెక్రటరీ డా. రమేష్ నిమ్మటూరి, ప్రిన్సిపాల్స్ డా. డాలీ గౌతమ్, డా. యాదగిరి, అధ్యాపకులు పాల్గొన్నారు. "శ్రీ భారతీ తీర్థ అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ పాసర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ"స్ఫూర్తి భాషణం చేశారు.

## పిల్లల్లో విద్య విలువలు పెంచడమే లక్ష్యం : అమర్‌నాథ్

**రవీంద్రభారతి, జనవరి 11 ప్రభాతవార్త :** విద్య అనేది మార్కులకే పరిమితం కాకుండా పిల్లల్లో ఆలోచనాశక్తి, విలువలు, జీవన నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యమని ది స్కూల్ చైర్మన్ వాసిరెడ్డి అమర్‌నాథ్ తెలిపారు. విద్యారంగంలో రెం దున్న దశాబ్దాల స్ఫూర్తిదాయ ప్రయాణాన్ని పూర్తి చేసినశుభసందర్భంలో నాంపల్లిలోని తెలుగు లలిత కళాతోరణంలో స్లేట్ ది స్కూల్ సిల్వర్‌జూబ్లీ, వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమర్‌నాథ్ పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో వందలాదిమంది విద్యార్థులు తమతమ ప్రదర్శనలతో లలితకళాతోరణాన్ని ఉర్రూతలూగించి అందరి ప్రశంసలు అందుకున్నారు. విద్య, విలువలు, జీవన నైపుణ్యాల సమన్వయంతో రూపొందిన మూడు ముఖ్యమైన విభాగాలు ఈ వేడుకలు నేత్రపర్వంగా సాగాయి. నర్సరీ నుండి 4వ తరగతి విద్యార్థులు త్రయోదసి; ఏఐ యుగంలో ఎలా నేర్చుకోవాలనే అంశాలపై ఆలోచనాశక్తి, సృజనాత్మకత, సహకారం, జిజ్ఞాస వంటి జీవన నైపుణ్యాల ప్రాముఖ్యతను ఆవిష్కరించారు. అనంతరం 25ఏళ్ల విద్యాప్రయాణంలో కీలకపాత్ర పోషించిన ఉపాధ్యాయులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. 5 నుండి 10వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన చందమామ-డిజిటల్ సునామీ ప్రత్యేక సందేశాత్మక కార్యక్రమంగా ఆకర్షించింది. కన్నులపండువగా జరిగిన సిల్లర్‌జూబ్లీ వేడుకలు విద్యను అకాడమిక్ పరిమితులకు అతీతంగా జీవితానికి సిద్ధంచేసే దిశగా పాఠశాల అనుసరిస్తున్న ప్రత్యేక విద్యావిధానానికి ప్రత్యక్షసాక్ష్యంగా నిలిచాయి.

## జేసుదాసు గీతాలతో గానసభ రసరమ్యం

**చిక్కడపల్లి జనవరి 11 (ప్రభాతవార్త) :** విఖ్యాత గాయకుడు పద్మవిభూషణ్ జెసుదాసు 86వ జన్మ దినోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీ కృష్ణ స్వర రాగ స్రవంతి నిర్వహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో యేసు దాసు పాడిన ప్రైవేట్ సినీ సోలో యుగళ గీతాలు మధురంగా ఆలపించారు వైఎస్ రామకృష్ణ సహ గాయని రాధారాణితో కలిసి పాడిన కదిలే కాలమా పాట శ్రోతల్ని ఆకట్టుకుంది శివరామకృష్ణ శ్రీకాంత్ గంటి రామకృష్ణ కశ్యప్ శారదరెడ్డి అఖిల రేణుక డాక్టర్ సాయి సింధూర గంటి శైలజ లక్ష్మి ్మ తదితరులు యేసు దాసు పాడిన తమిళ హిందీ కన్నడ మలయాళ సినిమాలలో పాటలు మధురం గా ఆలపించారు ఈ సందర్భంగా వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు మాట్లాడుతూ యేసు దాసు మతాలకు అతీతం గాన కళ నే దైవం గా భావించారు అని చెప్పారు అయన ఏ భాష లో ఐనా తన మాతృ భాష గానే పాడే ప్రతిభా వంతుడు అని చెప్పారు సుధా మయి లలిత వ్యాఖ్యానం చేసిన కార్యక్రమం కి సంస్థ అధ్యక్షులు వై సుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు మధుర వీణ సంజయ్ పర్యవేక్షణ చేశారు.




హైటెక్ సిటీలోని నాలెడ్జ్‌లోగల టిహబ్‌లో స్వచ్ఛత యాత్రను ప్రారంభిస్తున్న నరేంద్రబల్వా, పద్మజారెడ్డి, ప్రకాష్‌కుమార్ ఖేమాని, అక్షయ్‌దేశ్‌పాండే




ఇన్విటేషన్‌కార్డును విడుదల చేస్తున్న జయపాల్‌సింగ్ నాయాల్,

## ఉత్తరఖండ్ కౌథిక్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

**సైఫాబాద్, జనవరి 11 ప్రభాతవార్త:** ఈనెల 18వ తేదీన మేడ్చల్ జిల్లాలోని ఎల్లంపేట వద్ద 'ఉత్తరఖండ్ కౌథిక్ ఉత్సవాన్ని' నిర్వహిస్తున్నామని దేవ్‌భూమి ఉత్తరఖండ్ సేవా సంస్థన్, శ్రీదక్షిణేశ్వర్ కేదార్నాధ్ మందిరం ట్రస్ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవం దక్షిణేశ్వర్ కేదార్నాద్ దేవాలయం వద్ద 18వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 6 వరకు కొనసాగుతుందని ఆ సంస్థ ప్రతినిధులు చెప్పారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ట్రస్ ఛైర్మన్ జయపాల్‌సింగ్ నాయాల్ మాట్లాడుతూ ఉత్సవానికి ముందు ఈ నెల 16, 17 తేదీలలో దేవాలయం ప్రాంతంలో వివిధ దేవతా విగ్రహాలకు ప్రాణప్రతిష్ట నిర్వహించడం జరుగుతుందన్నారు. నవగ్రహ విగ్రహాలు, శ్రీకృష్ణ, హనుమాన్, ఆచేలేశ్వర్ మహాదేవ్ శివలింగ, శివ పంచాయతన్, నాగ్-నాగిన్ విగ్రహాలతోపాటు రెండు సంత్ నివాస్ సముదాయాలను స్థాపిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ ఉత్సవాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలు, పొరుగు రాష్ట్రాలలో నివాసం ఉంటున్న ఉత్తర్‌ఖండ్‌వాసులు, తెలుగు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రతినిధులు నరేందర్ చతుర్వేది, బల్వీర్‌సింగ్, దీప్తి రావత్, బల్వీర్ ప్రసాద్‌పెనోలి, యోగేష్ అగర్వాల్, రాజేందర్‌సంగ్ రావత్, వన్‌కుమార్, మహేశ్వరిబిస్తు, మితిలేష్ పెనోలి తదితరులు పాల్గొన్నారు,

## ముగిసిన ఉద్యాన్ ఉత్సవ్



ఉత్సవ్‌లో పాలు పంచుకున్న వారికి సర్టిఫికెట్లు ప్రదానం

**అల్వాల్, జనవరి 11 ప్రభాతవార్త:** రాష్ట్రపతి నిలయంలో జరిగిన ఉద్యాన్ ఉత్సవ్ ఆదివారంతో ముగిసింది. ఈ నెల 3 నుంచి 11వ తేదీ వరకు జరిగిన ఉత్సవాన్ని విదేశీ ప్రతినిధులుతోపాటు వేలాదిగా పౌరులు తిలకించడం జరిగింది. పర్యావరణంపై అవగాహన, ఆధునిక వ్యవసాయం తదితర అంశాలుపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఉద్యాన్ ఉత్సవ్‌ను నిర్వహించారు. రైతు మంత్రిత్వ శాఖ అద్వర్యంలో జరిగిన ఉత్సవం అంచనాలకు మించి విజయవంతమైంది. వ్యవసాయ రంగ ఉత్పత్తులు, ఆవిష్కరణలు, వ్యాపార అవకాశాలుపై అవగాహన కల్పించేందుకు 50 స్టాల్స్ ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిరు ధాన్యాలు మిల్లెట్ మండి, సేంద్రీయ ఉత్పత్తులు, హస్తకళా ప్రదర్శనలు, ఏకో బజార్లు అకట్టుకున్నాయి. భరతనాట్యం, కూచిపూడి, బొగ్గుడోలు, హరికథ, సంగీత కచేరీలు, బుర్ర కథ, శాస్త్రీయ నృత్యాలు మరో ప్రత్యేక ఆకర్షణ. ఆధునిక వ్యవసాయానికి చెందిన హైడ్రోపోనిక్స్, అక్వాపోనిక్స్, సహజ రంగులు తయారీలను ప్రత్యక్షంగా తిలకించే అవకాశాన్ని ఉద్యాన్ ఉత్సవ్ కల్పించింది.

## ఓటరు మ్యాపింగ్‌కు కొత్త విధానం

**జూబ్లీహిల్స్, జనవరి 11, ప్రభాతవార్త :** జీహెచ్ఎంసీ తాజా పునర్విభజన నేపథ్యంలో ఓటరు మ్యాపింగ్‌కు సరికొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఓటర్ల మ్యాపింగ్, ఓటర్ వివరాల ధృవీకరణను మరింత సులభతరం చేసేందుకు బుక్ ఏ కాల్ విత్ బీఎల్ఓ అనే కొత్త సౌకర్యాన్ని ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన వివరాలను జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఈఆర్ఓ), యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. శంకర్ సింగ్ తెలిపారు. ఈ సరికొత్త సదుపాయం తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు అమల్లోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఈ విధానం ద్వారా ఓటర్లు తమకు సంబంధించిన నమోదు, సవరణలు, మ్యాపింగ్ సమస్యలపై బూత్ లెవల్ ఆఫీసర్‌తో నేరుగా కాల్‌ను షెడ్యూల్ చేసుకునే అవకాశం కల్పించామన్నారు. అన్ని బీఎల్ఓల తాజా ఫోన్ నంబర్లు ఈఆర్ఓ నెట్ పోర్టల్‌లో అలాగే స్థానిక సర్కిల్, వార్డు కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయన్నారు. జీహెచ్ఎంసీ తాజా పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో ప్రతి ఓటరు సరైన పోలింగ్ స్టేషన్‌కు అనుసంధానమయ్యేలా ఈ చర్య ఉపయోగపడుతుందన్నారు. ఓటర్లు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని తమ ఎన్నికల వివరాలు సరిచూసుకోవాలన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**చిక్కడపల్లి జనవరి 11 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. నవంబర్ 7న జరగాల్సిన రాష్ట్ర స్థాయి ధర్నాను రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ హామీ మేరకు వాయిదా వేయడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులలో నగదు రహిత వైద్యం అందించాలని, 2024 మార్చి తర్వాత పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏక మొత్తంలో విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న 5 డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, పెంటయ్య, విశ్వనాథం, సీతారా మయ్య, శ్రీనివాస్ రెడ్డి, భాగ్యలక్ష్మి ్మ పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ సభ్యుడిగా కిషన్ రాజ్ చౌహాన్‌ను గెలిపించాలి

**చిక్కడపల్లి జనవరి 11(ప్రభాతవార్త):** ట్రైబల్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సభ్యులుగా పోటీ చేస్తున్న న్యాయవాది కిషన్ రాజ్ చౌహాన్ మద్దతుగా సంఘీభావ సమావేశం ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రాంచందర్ నాయక్, మాజీ పార్లమెంటు సభ్యులు రవీంద్ర నాయక్ హాజరై ప్రసంగించారు. ట్రైబల్ లాయర్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జమ్లా నేనావత్, బద్రు గుగులోతు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జూనియర్, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ స్పీకర్ రామచంద్రూ నాయక్, మాజీ పార్లమెంటుసభ్యులు రవీంద్రనాయక్ హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, సుదీర్‌నాయక్, ప్రమోద్ రాథోడ్, విజయ్ రాథోడ్, రతన్ సింగ్, పూర్ణ శేఖర్, గండి నాయక్, డాక్టర్ రవి రాథోడ్, జ్యోతి రామావత్, రాము పవార్, సరోజా, కృష్ణ పాల్గొన్నారు. సమావేశం ద్వారా కిషన్‌రాజ్‌చౌహాన్‌కు సంఘీభావాన్ని, మద్దతును తెలియజేశారు.

## పేదలకు అండగా సిఎంఆర్‌ఎఫ్ : ఎమ్మెల్యే

**చిక్కడపల్లి జనవరి 11 (ప్రభాతవార్త):** ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలకు అండగా నిలిచేందుకు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపకరిస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లోని క్యాంపు కార్యాలయంలో అడిక్‌మెట్, భోలక్‌పూర్ డివిజన్‌లకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ యువనేత ముఠా జైసింహా, నాయకులు కె.సురేందర్, మీడియా ఇన్చార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్,వైశ్రీనివాస్, దీన్‌దయాల్‌రెడ్డి, వెల్లంకి ఇంద్రసేనారెడ్డి, రాకేష్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, శంకర్‌ముదిరాజ్, ఖదీర్, కార్యదర్శి కాడబోయిన బాబురావు, అశోక్, శంకర్‌గౌడ్, శ్యాంసుందర్ చిట్టి, కొండపల్లి మాధవ్ పాల్గొన్నారు.

### క్రైస్తవులకు అండగా ఉంటాం...

క్రైస్తవులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు.. ఆదివారం గోల్కొండ చౌరస్తాలోని ఎంబి బెతెల్ చర్చిలో బిఆర్‌ఎస్ క్రైస్తవ నాయకుడు రావులపాటి మోజస్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ నియోజకవర్గం చర్చలకు సంబంధించిన పాస్టర్లకు పాస్టర్స్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్, టిఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహలు హాజరై పాస్టర్లకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం పాస్టర్లతో కలిసి సహపంక్తి భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలోముషీరాబాద్ చర్చిల పాస్టర్లు , క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 11,(ప్రభాతవార్త):** యువత క్రీడల్లో రాణించాలని కేశంపేట మాజీ ఎంపిపి రవిందర్‌యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చంతకుంటతాండాల్లో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాండాలను ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాండాలను గ్రామ పంచాయాతీలుగా ఏర్పాటు చేయడం వల్లన యువత రాజకీయంగ ఎంతగానో ఎదిగారని అన్నారు. తాండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం వల్లన తాండాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. యవకులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన పెర్కొన్నారు. క్రీడల వల్లన స్నెహాభావం పెంపొందుతుందని ఆయన అన్నారు. క్రీగాకారులు గెలుపు ఓటములను సమానంగ భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్, ఈట గణెష్, రాజేష్‌పటేల్, బంగారు రాములు. వెంకటేశ్వర్‌రెడ్డి, జంగయ్య, నర్సింహులు, రాంచరణ్, రాజునాయక్, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఐఖ్యంగా ఉండాలని పెర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో గల క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్‌నాయక్, శ్రీనివాస్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.


టోర్నమెంట్‌లో మాట్లాడుతున్న రవిందర్‌యాదవ్



## క్రీడాకారులకు ఆర్థిక సాయం


క్రీడాకారులతో మాట్లాడుతున్న ముస్తఫా

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 11,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఫీర్జాపూర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు తెలంగాణ జాగృతి మైనారిటి రాష్ట్ర అధ్యక్షుడు ముస్తఫా ఆర్థిక సహాయం అందించాడు. ఈ సందర్భంగా

## యువతకు క్రీడలే దిశానిర్దేశం

**ఇబ్రహీంపట్నం ప్రీమియం లీగ్ క్రికెట్ సీజన్-3 ముగింపు**

**ఇబ్రహీంపట్నం, జనవరి 11, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని నిర్వహించిన ఇబ్రహీంపట్నం ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ - సీజన్-3 ఆదివారం ఘనంగా ముగిసింది. టోర్నమెంట్ విజేతలకు తొలి బహుమతిగా రూ.30 వేల నగదు పురస్కారాన్ని జెర్కోని రాజు అందజేశారు. ఈ సందర్భంగా జెర్కోని రాజు మాట్లాడుతూ.. క్రీడలు కేవలం వినోదం కోసం కాదు.. యువత భవిష్యత్తును తీర్చిదిద్దే ఆయుధం అన్నారు. ఇబ్రహీంపట్నం నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలి ఆయన ఆకాంక్షి ంచారు. యువత కోసం జరిగే ప్రతి క్రీడా కార్యక్రమానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుందాని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల సురేష్, బొళ్ళ సీతయ్య, శంకర్ నాయక్, చెనమోని శంకర్, మోహన్ నాయక్, త్రీలోక్, సందీప్ రెడ్డి, సురేష్, రాంరెడ్డి, కార్తీక్, రాందాసు, రాఘవేందర్, జోరిగల శ్రీను, వేణు, సొప్పురి కర్ణకర్, దయచారి, జెలెందర్, రీవి, సోనూ, ప్రశాంత్ తదితరులు


టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు మూమెంటో అందిస్తున్న జెర్కోని రాజు

పాల్గొన్నారు.

## యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవడం అభినందనీయం..

**..లేమామిడి ప్రీమియర్ లీగ్-9ను ప్రారంభించిన ఎస్ఐ రాజకుమార్..**

**కేశంపేట, జనవరి 11, ప్రభాతవార్త:** కేశంపేట మండలం పరిధిలోని లేమామిడి గ్రామంలో నిర్వహిస్తున్న లేమామిడి గ్రామ ప్రీమియర్ లీగ్-9 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం పోలీస్ ఎస్ఐ రాజకుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ ఆటను ఎస్ఐ రాజకుమార్ ఆట ప్రారంభించారు. ఆటగాళ్ళకు, యువకులకు, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గోగు వెంకట్ నారాయణ రెడ్డి, గోగు శశిధర్ రెడ్డి సహకారంతో, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా క్రీడాకారులు ఉల్లాసముతో, ఉత్సాహంగ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ, యువత క్రీడల వైపు మళ్లడం ఆరోగ్యానికి, సమాజానికి ఎంతో మేలు చేస్తుంది. క్రీడా పోటీలు క్ఫ్పూర్తిని, ఐక్యతను పెంపొందిస్తాయి, అని తెలిపారు. ఈ క్రికెట్ పోటీలు ఈ నెల 16వ తేదీన ఫైనల్ మ్యాచ్‌తో ముగుస్తాయని, అనంతరం విజేతలకు నగదు బహుమతులు దాతల చేతుల మీదుగా అందజేస్తామని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సులోచన శ్రీనివాస్, మాజీ సర్పంచులు గోగు శశిధర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, గ్రామ పెద్దలు జగత్ రెడ్డి, జయపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి,


క్యాలెండర్ డైరీలను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.

## అడ్వకేట్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**ఆమనగల్లు, జనవరి11, ప్రభాతవార్త:** నూతన ఏడాదిలో ప్రజలు సుభిక్షంగా జీవించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రతి మనిషికి సంపూర్ణమైన ఆస్తులని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ సీనియర్ న్యాయవాది అండేకర్ యాదిలాల్ ఏర్పాటుచేసిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ డైరీ ఆవిష్కరణను గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆహారభద్రత విషయంలో రాజీలేని పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కల్తీలేని నాణ్యమైన ఆహారంతో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టు కోట్ల వెంకటేష్, చిక్కాల లక్ష్మణ్, కందే భాస్కర్, సుర మల్ల సుభాష్, పూజారి చెరుకు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతే లక్ష్యంగా ముందుకు సాగుదాం

**క్యాలెండర్ ఆవిష్కరించిన యూనియన్ నేతలు**


నందిగామలో క్యాలెండర్ విడుదల చేసిన నాయకులు.

**నందిగామ, జనవరి 11, ప్రభాతవార్త:** అందరం ఐక్యతతో పని చేద్దాం.. ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగుదామని నందిగామ ట్రాక్టర్స్ యూనియన్ ప్రతినిధులు జిల్లెల్ల బాల్ రెడ్డి, మేకొంద రామస్వామి, చాకలి నరసింహులు లు అన్నారు. ఆదివారం నందిగామ మండల కేంద్రంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు చెన్నగళ్ల నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ 2026 క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కొమ్ము కృష్ణ, నందిగామ ఎస్ఐ కావలి యాదయ్యలు హాజరయ్యారు. సమాజ సేవలో సామాన్యులకు ట్రాక్టర్స్ ఓనర్స్ అందిస్తున్న సేవలు అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సార వెంకటేష్ గౌడ్‌యూనియన్ ప్రతినిధులు బొమ్మగళ్ల లింగం, బొంగుపల్లి జంగయ్య, చెన్నగళ్ల అంజయ్య, శివగళ్ల కృష్ణయ్య, బొమ్మగళ్ల బాలయ్య, శివగళ్ల బాలు, సల్మోన్, వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్, ధార సురేష్, శివగళ్ల ప్రవీణ్, శివగళ్ల సురేష్, పట్నం కృష్ణయ్య యాదవ్, చించెట్టి శివ కుమార్, అగ్గిసురేష్, అగ్గి కృష్ణ గౌడ్, ఏకుల యాదయ్య, చెన్నగళ్ల మహిపాల్ (జాన్), ఎపురి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## దామరిగిద్దలో ప్రార్ధనా మందిరాలు నిర్మించాలి

**-చేవెళ్ల మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి**


దామరిగిద్దలోని ఆపోస్తులిక చర్చీ అభివృద్ధికి 1 లక్ష రూపాయలను విరాళంగా అందజేసిన చేవెళ్ల మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి

**చేవెళ్ల, జనవరి 11, ప్రభాతవార్త:** దామరిగిద్దలో ప్రార్ధన మందిరాలు నిర్మించాలని చేవెళ్ల మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం దామరిగిద్దలోని నూతన ఆపోస్తులిక చర్చీ అభివృద్దికి 1 లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి మాట్లాడుతూ ప్రార్ధన మందిరాలు నిర్మించడం వల్ల ఆధ్యాత్మికత నెలకొంటుందన్నారు. ప్రజలు ప్రశాంతంగా ఉండేందుకు ప్రార్ధన మందిరాలు ఎంతోగానో ఉపయోగ పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బోడ రామయ్య, గ్రామస్తులు రాములు, నర్సింలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**..మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్**

**శామీర్‌పేట, జనవరి 11, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని మజీద్‌పూర్‌కు చెందిన గిర్మాపూర్ అలేఖ్యకు అనారోగ్యంతో ఉండి వైద్యం, చికిత్సల కోసం 60వేల రూపాయలు మంజూరు కావటం ఆయన చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఆరోగ్యపరంగ వైద్య సేవలు, చిక్సితలు అందించటం కోసం ఆర్థికంగ ఆదుకోవటానికి సిఎం రిలీఫ్ ఫండ్ దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేశ్, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు ఎ.భాస్కర్‌గౌడ్, ఎస్.జశ్వంత్‌రెడ్డి, గిర్మాపూర్ నర్సింగ్‌రావు గౌడ్, కుదుముల వెంకటేశ తదితరులు పాల్గొన్నారు.


మజీద్‌పూర్‌లో బాధిత కుటుంబానికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేస్తున్న ..డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, పాల్గొన్న అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, తదితరుల దృశ్యం

## దేవునిఎర్రవల్లిలో బిజెపికి గట్టి దెబ్బ

**-బిజెపి నుండి బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు**

**చేవెళ్ల, జనవరి 11, ప్రభాతవార్త:** చేవెళ్ళ మండలం దేవునిఎర్రవల్లిలో బిజెపికి ఎదురుబెబ్బ తగిలింది. ఆదివారం నగరంలోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సమక్ష్యంలో దేవునిఎర్రవల్లి మాజీ సర్పంచ్ శ్యామలయ్యతో పాటు సమారు 150 మంది బిఆర్ఎస్‌లో చేరారు. బిజెపి నాయకులు బస్తేపూరం శ్రీశైలం, కరికే శ్రీనివాస్, సాలే మాణిక్యం, మాసన్నగారి సుధాకర్‌రెడ్డి, దండు దుర్గాప్రసాద్, కావలి మహిపాల్ యాదవ్, కావలి మదన్‌గోపాల్, పాటి అనంతరెడ్డిలకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ గులాబి కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. మునుముందు చేవెళ్లలో గులాబి జెండా ఎగురుతుందని, ప్రతి ఒక్కరు పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల క్రిష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు నత్తి క్రిష్ణారెడ్డి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ సర్పంచ్‌ల సంఘం ఏర్పాటు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 11,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ సర్పంచ్‌ల మండల సంఘంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా మోహనచారి, ఉపాధ్యక్షులుగా మైహబూబీ, దేవి, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మీ, కార్యదర్శులుగా సుమలత, సోని, వెంకటయ్యలతో పాటు రవి, స్వప్న, జంగయ్యలను కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్, వెంకటేష్, రమేష్, రాములు, రాజు. నారాయణగౌడ్, మురళి, రాంచంద్రయ్య, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


నూతనంగ ఎన్నికైన మోహనాచారిని సన్మానిస్తున్న నాయకులు


నూతన పాలకవర్గానికి సన్మానించిన మైనార్టీ నాయకులు

## నాగారం నూతన పాలకవర్గానికి
# మైనార్టీ నాయకుల సన్మానం

**ధారూరు, జనవరి 11, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామ నూతన పాలకవర్గానికి ఆదివారం సన్మానించారు. గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నిరటి లక్ష్మీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఏ ంగుల శ్రీనివాస్ వార్డ్ సభ్యునకు గ్రామ మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు, మజీద్ కమిటీ మసుల్దర్ గౌస్, షాబోద్దీన్, కుద్రత్ అలీ, అహ్మద్‌లు సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ు శాలువాలతో కప్పి, పూలమాలతో సన్మానించారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల ు సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని నాయకులు కోరారు. సన్మానం స్వీకరించిన అనంతరం సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా, కులమతాలకు అతీతంగా నాగారం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ పిఎసిఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ ఖయ్యూం, సులేమాన్, మసుల్దార్ కరీం, లాల్ మొహమ్మద్ , మహమూద్, ఖలీల్, చాంద్ పాషా, బాబన్ తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా జ్ఞాపకాల పందిరి

**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**


పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ధారూరు, జనవరి 11, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 2007-08 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం క న్నుల పండువగా జరుపుకున్నారు. దాదాపు 17 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒకే చోట చేరిన సహచర విద్యార్థులు, పాత జ్ఞాపకాల ు నెమరువేసుకుంటూ ఉద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమానికి నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శిష్యులందరూ కలిసి తమ గురువులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తాము చదువు చెప్పిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో స్థిరపడి, సమాజంలో గౌరవప్రదమైన స్థానాల్లో ఉండటం గర్వకారణంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కుమ్మరి పల్లి సర్పంచ్ దివ్యలను సన్మానించారు.


బిటి రోడ్డు సైడు శుభ్రం చేయిస్తున్న సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్

## మా గ్రామ అభివృద్దే లక్ష్యం

**సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్**

**కుల్కచర్ల, జనవరి 11, ప్రభాతవార్త:** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాడమే తమ లక్ష్యమని సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. అదివారం మండల పరిధిలోని లాల్‌సింగ్ తాండ గ్రామ పంచాయతీ పరిధిలో గల బిటి రోడ్డు సైడుకు చెట్లు, ముళ్లకంపలు, పిచ్చిమొక్కలు ఉండడం ద్వారా ప్రయానికులకు, విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పాడుతున్నయని సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ రావడంతో వెంటనే స్పందించి జెసిబి, డోజర్ సహాయంతో రోడ్డు సైడు శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ నాయక్ మాట్లాడుతూ..గ్రామాన్ని అన్ని రంగాలో అభివృద్ది చేయాడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యామకంలో మాజి ఎంపిటిసి రాంలాల్ నాయక్, బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ నాయక్, తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడలకు విద్యార్థి ఎంపిక

**కొడంగల్ రూరల్, జనవరి 11 (ప్రభాతవార్త):** కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఎంపీసీఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సాయికిరణ్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ నెల 13న కర్నాటకలోని మంగళూర్‌లో గల అల్వాస్ కళాశాలలో జరిగే ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ జాతీయ స్థాఇయ అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థి ఎంపికైట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయికిరణ్‌ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**మేడ్చల్, జనవరి 11, ప్రభాతవార్త :** ఎల్లంపేట మున్సిపాలిటి పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాహుల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన తండ్రి చంద్రయ్య జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలతో యువకులకు క్రమశిక్షణ అలవడడమే కాకుండా శారీరక దృఢత్వం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజ్ఞేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి నాగమణి, మాజీ సర్పంచ్ సంజీవరావు, నాయకులు ఆరీఫ్, అక్రం, శ్రీరాంరెడ్డి, రామకృష్ణారెడ్డి, బాలేష్, చాపరాజు, రాఘవేందర్ గౌడ్, రంజిత్, గోపి యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**మేడ్చల్, జనవరి 11, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ఉండి గెలుపే లక్ష్యంగా పని చేయాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్‌పూర్‌లో బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతు అధికంగా ఉందని, రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు అనుకూల వాతావారణం ఉందని నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో సమిష్టిగా ముందుకు సాగాలని తెలిపారు. అందరూ కష్టపడితే మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, సురేష్‌రెడ్డి, దర్శన్, భాగ్యరెడ్డి, యూనుస్ పాష, భాస్కర్, రఘుపతిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

# ఘనంగా గుట్టల మల్లన్న జాతర

**స్వామి వారిని దర్శించుకున్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**మేడ్చల్, జనవరి 11, ప్రభాతవార్త :** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో ఆదివారం గుట్టల మల్లన్న జాతర ఘనంగా జరిగింది. ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్కాజ్‌గిరి ఎంపి రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి వేరు వేరుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తులు బోనాల ఊరేగింపు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, బాచుపల్లి కార్పోరేటర్ సుబ్బారావు, మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ బాలప్ప, వివిద పార్టీల నాయకులు అంజనేయులు, రాజిరెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, దేవేందర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి


గిర్మాపూర్‌లోని గుట్టల మల్లన్నను దర్శించుకున్న ఎంపి ఈటల రాజేందర్

## వడ్డెర కులస్తులను ఎస్సి జాబితాలో చేర్చాలి

**షాద్‌నగర్, జనవరి 11, ప్రభాతవార్త :** తొలి స్వాతంత్ర సమరయోధుడుగా వడ్డెర ఓబన్నకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడం సంతోషకరమని వడ్డెర స్టూడెంట్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వడ్డెర దేవేందర్ అన్నారు. వడ్డెర ఓపెన్ ద జయంతిని పురస్కరించుకొని పట్టణ కూడలిపై ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు అన్ని కలెక్టరేట్లలో ఆయన జయంతి ఉత్సవాలను జరపడం సంతోషకరమన్నారు. అదేవిధంగా రవీంద్రభారతిలో మంత్రుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. వడ్డెర ఓబన్న స్వాతంత్ర సమరంలో సైరా నరసింహారెడ్డి తో కలిసి పోరాడిన మొదటి వ్యక్తి అని కొనియాడారు. ఎంతోమంది తెల్లదొరల ప్రాణాలను తీసి దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహాయోధుడని కొనియాడారు. ఆయన జయంతి కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. అయితే వడ్డెర కులాలను 14 రాష్ట్రాలలో ఎస్సీలుగా గుర్తించినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇప్పటికీ గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డెర కులస్తులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని వెంటనే నెరవేర్చాలని కోరారు. అదేవిధంగా వడ్డెర కులాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు.


వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# ఇచ్చిన మాట నెరవేర్చిన సర్పంచ్



ప్యారానగర్ లో బియ్యం అందజేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల జనవరి,11 ప్రభాతవార్త :** నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ గ్రామం ప్రజలు ఎన్నో ఏండ్ల నుండి రేషన్ బియ్యం, పింఛన్ కోసం 6 కిలోమీటర్లు నడిచి వచ్చి నల్లవల్లి గ్రామంలో తీసుకోవడం జరుగుతుంది. స్థానిక ఎన్నికలలో మేం గెలిస్తే నల్లవల్లి గ్రామపంచాయతీ ఆమ్లెట్ గ్రామమైన ప్యార నగర్ లో శాశ్వత రేషన్ బియ్యం పింఛన్ ఏర్పాటు చేయిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ కొరివి రాణి సురేష్ ఏర్పాటుచేసి పింఛన్ రేషన్ బియ్యం ఇవ్వడం జరిగిందనీ అన్నారు. గెలిచిన నెల లోపే సమస్య పరిష్కారం కావడంతో ప్యారానగర్ ప్రజలు చాలా సంతోషించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ క స్థానిక వార్డు సభ్యులు గంగాదేవి, స్వరూప నర్సింలు, మాజి ఎంపీటీసీ కిష్టాగౌడ్, మాజి ఉపసర్పంచ్ కోరివి శంకర్, మురళీగౌడ్, అజీమ్, శ్రీకాంత్, అరవింద్, నవీన్,

## ఘనంగా ముగ్గుల పోటీలు



**గుమ్మడిదల జనవరి 11 ప్రభాతవార్త :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం కేసీఆర్ కాలనీలో కాలనీ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోసం ముగ్గులపోటీలుఘనంగానిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ పోటీలకు కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనితమప్రతిభను ప్రదర్శించారు. పోటీల అనంతరం విజేతలకు కాలనీ కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి అక్షయ సరళకు, రెండవబహుమతిసోనాలికి, మూడవ బహుమతులు మంజుల, ప్రీతిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి, సుకువర్ధన్ రెడ్డి, నగేష్, రాఘవ రెడ్డి, బాను చందర్ తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు. అలాగే కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు మహిళలలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

## ఓపెన్ టు ఆల్ కబడ్డీ వాలీబాల్ క్రీడా పోటీలు



**గుమ్మడిదల జనవరి 11 ప్రభాతవార్త :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టు ఆల్ కబడ్డీ వాలీబాల్ క్రీడాపోటీలురెండవరోజుకూడాఅత్యంత ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. ఈ పోటీలకు గుమ్మడిదలతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్దసంఖ్యలోక్రీడాకారులు, క్రీడాసంఘాలు ఉత్సాహంగా పాల్గొంటున్నాయి. కబడ్డీ, వాలీబాల్ మ్యాచ్‌లు నువ్వా నేనా అన్నట్లుగా సాగుతూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా సిజిఆర్‌ట్రస్ట్ ఈపోటీలనుఏర్పాటుచేయగా, గ్రామీణప్రాంతాలప్రతిభావంతులైన క్రీడాకారులకుతమప్రతిభను చాటుకునే మంచి వేదికగా ఈ పోటీలు నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, స్నేహభావం పెరుగుతాయని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని క్రీడా కార్యక్రమాలునిర్వహిస్తామనివారువెల్లడించారు. దూర ప్రాంతంనుంచివచ్చేక్రీడాకారులకువసతి, భోజనసదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. పోటీలనువీక్షించేందుకు పెద్దసంఖ్యలోగ్రామస్తులుప్రజలు పాల్గొన్నారు.

## హమాలీ కార్మిక నూతన కార్యవర్గం ఎన్నిక

**చిన్నకోడూరు, జనవరి 11. ప్రభాతవార్త :** చిన్నకోడూరు గ్రామ హమాలి కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్నిసంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోరబోయిన రవి, ఉపాధ్యక్షులుగా పర్కపల్లి కనకయ్య, కోశాధికారిగాచిట్యాల మల్లేశం, దాసరం మల్లేశం, ఏయ్య ప్రసాద్, ప్రధాన సలహాదారులుగా కుందేళ్ల దశరథం, రాపోల్ శ్రీనివాస్‌రెడ్డి, చెరుకు చిన్న సత్తయ్య, ఉప్పరబోయినసాయిలు, అంబటి కనకయ్యలను ఎన్నుకున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**చిన్నశంకరంపేట, జనవరి 11, ప్రభాతవార్త:** ప్రభుత్వంఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులుగాలయ్యఆరోపించారు. ఆదివారంచిన్న శంకరంపేటలో మాట్లాడుతూఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వంవిఫలమైందన్నారు. ఉద్యోగులకుడిఎ ఇవ్వకపోవడం సరికాదన్నారు. దేశంలోనే 5 డీఏలు పెండింగ్‌లో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కోహెడ, జనవరి 11,** ప్రభాతవార్తమండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన ఎనగందుల అరవింద్ అనే బాలుడు ఇటీవల మరణించగా విషయం తెలుపుకున్న ప్రభాకర్‌నగర్ కాలనీ వాసులు అంతా కలసి రూ 35వేల ఆర్థిక సహాయాన్ని మృతుని తల్లి సరితకి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అరవింద్ తండ్రి చిన్నతనంలోనే చనిపోగా వారి తల్లి వికలాంగురాలైనా కష్టపడి వారి ఇద్దరు పిల్లల్ని చాదుకుందని, ఇంటికి పెద్ద దిక్కు అవుతాడనుకున్న కొడుకు అకస్మత్తుగా మరణించడం బాదాకరమైన విషయమన్నారు. అనంతరం అరవింద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

## సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తే మరో తెలంగాణ ఉద్యమం

**మిరుదొడ్డి, జనవరి 11, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోఎక్కువ జిల్లాలతో ఇబ్బంది అవుతుందన్న కుంటి సాకుతో జిల్లాలను కుదిస్తామని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యాలు చేయడం సరికాదని బిఆర్ఎస్ ఎస్సీసెల్ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షులు బోరేం రాజేశ్వర్ అన్నారు. ఆదివారంఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో ఆర్టికల్3ద్వారాతెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని సాధించుకున్న తెలంగాణలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిపాలన సౌలభ్యం కోసం మాజీ సిఎం కెసిఆర్ జిల్లాలు, డివిజన్లను ఏర్పాటు చేసి ప్రజల అకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు. 2016లో సిద్దిపేట జిల్లాగా ఏర్పడి నేటి వరకు పాలన కొనసాగుతుందన్నారు. నేడు జిల్లాలను కుదిస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగబద్దంగా జిల్లాలు ఏర్పాటు చేసుకొన ప్రజలకు పరిపాలన అందించిన విషయాన్ని మరిచి ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన మరిచిపోయి జిల్లాలను కుదిస్తామనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లా రద్దు విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని లేనియెడల అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నారు. ప్రజల ఆగ్రహానికి గురికాకముందే సిద్దిపేట జిల్లా రద్దుపై చేసిన వ్యాఖ్యాలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కిటకిటలాడిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, జనవరి 11, ప్రభాతవార్త:**

జిల్లాలలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరుగాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆది వారం నాడు భక్తులతో కిటకిటలాడింది. చలి తీవ్రత్త అధికంగా ఉన్న భక్తులు లేక్కచేయకుండానే ఉదయం నుండియే భక్తుల తాకిడి పెరుగుతు పోయింది. తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ఇంచార్జి ఈవోరంగరావు ఆధ్వర్యంలో ఆలయ పూజారి శివప్ప వేదమంత్రాల నడుమ అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత భక్తులకు దర్శనాలను కల్పించారు. శివ సత్తుల శిగాలు, డప్పు చప్పుల దరువుల నడుమ అమ్మవారికి భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకోచ్చి ఆలయం చుట్ట ప్రదక్షణలు చేసిన తర్వాత అమ్మవారి ఎదుట బోనం నైవేద్యాలను పెట్టి, తీర్థ ప్రసాదాలను స్వీకరించి, అమ్మ ఆశీర్వాచనం పోందారు. కొంత మంది భక్తులు తమ కోరికలు తీర్చిన శ్రీ నల్ల పోచమ్మ తల్లికి ఒడి బియ్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయం సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

దాతలు స్వచ్చందంగా ముందుకు వచ్చి తమకు తొచినంత విరాళాలు అందజేస్తే భక్తులకు కాటేజ్‌లు నిర్మించ బడుతాయని ఇంచార్జి ఈవో రంగ రావు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వీరితో పాటు ఆలయం జూనియర



తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తుల దృశ్యం

ఆసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ పూజారి రాజేశ్వర్, గ్రామ నూతన సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్, గ్రామ పెద్దలు సాయాగౌడు, శంకర్, శేఖర్, చల్ల మల్లేశం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ఓబన్న జయంతి వేడుకలు

**కొమురవెల్లి, జనవరి 11, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని కొమురవెల్లిలో ఆదివారం వడ్డెర సంఘం వద్ద ఓబన్న 219వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గొల్లపల్లి పద్మ అంజనేయులు, ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, మాజీ జడ్పీటిసి సిద్దప్ప, మాజీ సర్పంచ్ గొల్లపల్లి కిష్టయ్య, స్వాములపల్లి కనకచారి తదితరులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేశం, మాజీ ఎంపిటిసి కనకరాజు, బిఆర్ఎస్వి నాయకులు ఏర్పుల మహేష్, ముత్యం నర్సింలు, కుల సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర పర్వంగా సోమేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**-కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పోరేటర్**

**రామచంద్రాపురం, జనవరి 11, ప్రభాతవార్త:** రామ చంద్రాపురం డివిజన్ పరిది లోని మందుమూలలో కొలువున్న శ్రీ శ్రీ శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం స్వామి వారికళ్యాణోత్సవాలను కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవాలకు



ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, రామ చంద్రాపురం కార్పోరేటర్‌బూరుగడ్డ పుష్పనగేష్‌లుపాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే, కార్పోరేటర్‌లను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు.

## మున్సిపల్ ఎన్నికలకు నూతన కన్వీనర్లు

**రామచంద్రాపురం, జనవరి 11, ప్రభాతవార్త:** రానున్న మున్సిపల్ ఎన్నికలను పురస్కరరించుకుని సంగారెడ్డి జిల్లాలోని మున్సిపాలిటీలకు కన్వీనర్లును నియమించినట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చిన్నమల్ గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి ఎన్ రాజిరెడ్డి, గడ్డపోతారరం మున్సిపాలిటీకి ఎం రాజు, ఇంద్రేశం మున్సిపాలిటీకి ఎల్ సుధాకర్‌రెడ్డి, ఇన్నాపూర్ మున్సిపాలిటీకి సిహెచ్ సంతోష్, కోహీర్ మున్సిపాలిటీకి పి మాణిక్యంలను నియమించినట్లు గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓట్లతో గుణపాఠం చెప్పడం తధ్యమన్నారు.

## ఘనంగా గణపతి హోమం, రుద్రాభిషేకం

**కౌడిపల్లి, జనవరి 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముట్రాజ్‌పల్లి గ్రామంలో అయ్యప్పగురు స్వామి ఆశోక్ గౌడు, శివ స్వాముల గురు స్వామి లింగం గౌడుల ఆధ్వర్యంలో శివాలయం నందు లోక కళ్యాణార్థం గణపతి హోమం, శివలింగంకు రుద్రాభిషేకం పూజలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యప్పగురు స్వామి ఆశోక్‌గౌడు మాట్లాడుతు ఈ సారి అయ్యప్ప మాలధారణ చేసి నేటికి 80 రోజుల దీక్ష పూర్తి చేసుకున్న సందర్భంగా ముట్రాజ్‌పల్లి గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తి భావన కల్గి, తమ తల్లిదండ్రుల పాలిట ప్రేమానురాగాలు కల్గి, వారికి సేవలు చేసుకుంటే మన కులధైవంకు పూజలు చేసినట్లే అని తెలిపారు. భగవాన్ నామస్మరణతో మనస్సు ప్రశాంతత పొంది, కోపతాపలకు దూరమై కుటుంబ సభ్యులతో సుఖ:సంతోషంగా జీవించగల్గుతామని ఆయన ధీమ వ్యక్తం చేశారు. వీరితో పాటు శివ స్వాములు ప్రశాంత్‌గౌడు స్వామి, కుమార్ స్వామి, లింగంచారి స్వామి, ఆనంద్ గౌడు స్వామి, నాగరాజు స్వామి, భిక్షపతి స్వామి, ఆలయ పూజారి కుమార్ స్వామి పాల్గొన్నారు



విజేతలకు బహుమతులు అందిస్తున్న బిజెవైఎం నాయకులు శ్రీనివాస్

## బిజెవైఎం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సిద్దిపేట అర్బన్, జనవరి 11, ప్రభాతవార్త :**

సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో ఆదివారం బిజెవైఎం నాయకులు తాటికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సంబరాలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. వార్డులో అందమైన ముగ్గులు వేసిన మహిళలకు మొదటి బహుమతిగా రూ.3 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.2 వేలు, తృతీయ బహుమతిగా రూ.1 వెయ్యి, నాలుగు, ఐదు, ఆరు బహుమతులుగా రూ.500ల చొప్పున నగదు బిజెవైఎం నాయకులు తాటికొండ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే పోటీలలో పాల్గొన్న మరో 80 మందికి ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రజల జీతాలలో వెలుగులు నింపాలన్నారు. ప్రజలందరూ పండుగను సుఖ:సంతోషాలతో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు మహిళలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మైత్రి ఫౌండేషన్ మెగా రక్తదాన శిబిరం

**గుమ్మడిదల, జనవరి11 (ప్రభాతవార్త):** వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా గుమ్మడిదలలో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజ సేవే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిలోఫర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తలసేమియావ్యాధిగ్రస్త చిన్నారులు, అత్యవసర వైద్యం అవసరమైన గర్భిణీ స్త్రీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి హాజరై మాట్లాడుతూ, రక్తదానం అత్యున్నత మానవతా సేవగా పేర్కొన్నారు. యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సినీ కళాకారిణి కరాటే కళ్యాణి మాట్లాడుతూ, స్వామి వివేకానంద బోధించిన సేవా భావనను యువత ఆచరణలోకి తీసుకువస్తుండటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు సరెడ్డిగారి బాలకృష్ణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూడు చింతల నరేందర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ, మైత్రి ఫౌండేషన్ సేవలను ప్రశంసిస్తూ భవిష్యత్తులోమరిన్నిసేవాకార్యక్రమాలుచేపట్టాలని ఆకాంక్షించారు. ఈ రక్తదాన శిబిరంలో మహిళలు, యువకులు, యువతులు ఉత్సాహంగా పాల్గొని మొత్తం37 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా భావాన్ని చాటారు. శిబిరం నిర్వాహకులు పాల్గొన్న రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సమాజానికి సేవ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

**చిన్నకోడూరు, జనవరి 11, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కామ భూమయ్య కుటుంబీకులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆదివారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి బియ్యం అందజేసి మాట్లాడారు. నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, నీలయ్య, బాబు, నాగరాజు, బాబు, భూమయ్య, బాలయ్య, ముత్యం, నాగరాజు, మహేష్‌బాబు, రాజయ్య, అజయ్, రవి, నితిన్, శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా కమిటీలను బలోపేతం చేయాలి

**-జిల్లా మహిళా కమిటి అధ్యక్షురాలు మంజుల గౌడ్**



సంగారెడ్డిలో బిసి మహిళా కమిటి సమావేశం దృశ్యం

సంగారెడ్డి టౌన్, జనవరి 11, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని వైయస్సార్ భవన్‌లో ఆదివారం జిల్లా మహిళా కమిటి సమావేశం జిల్లా అధ్యక్షురాలు మంజుల గౌడ్ ఆధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర మహిళా కమిటి అధ్యక్షురాలు పద్మ, జాతీయ ప్రధాన కార్యదర్శి అనురాధ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జల్లా అధ్యక్షురాలు మంజుల గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో పట్టణ, మండల కమిటీలను ఏర్పాటు చేసి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కమిటీలు వేసి తరుచూ సమావేశాలు నిర్వహిస్తూ కమిటీలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. త్వరలో జరుగనున్న మున్సిపల్, జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో మహిళలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి జరపాలని సమావేశం తీర్మానం చేసింది. సంగారెడ్డి నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రభుగౌడ్, ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ నాగరాణి, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీ సౌజన్య గౌడ్, జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వరస్వామి, ముఖ్య సలహాదారులు చంద్రయ్యస్వామి, కార్యదర్శులు సుధాకర్, శ్రీనివాస్, పాండురంగం, జావిద్, సుదర్శన్‌గౌడ్, వీరమణి, మానస, నిర్మల, మౌనిక, సౌజన్య, వీరమణి, కె గోపాల్, వీరేశం గౌడ్, ఈశ్వర్ గౌడ్, సంగమేశ్వర్, బిందు, వెంకటమ్మ పాల్గొన్నారు.

# నల్లపోచమ్మను దర్శించుకున్న మచ్చేందర్



బోరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న గుబ్బిపు మచ్చేందర్

**మనూర్, జనవరి 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామాల్లో కొలువుండిబ భక్తులచే నిత్య పూజలందుకుంటున్న నల్ల పోచమ్మను ఆదివారం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బిపు మచ్చేందర్ కుటుంబ సభున్యలతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో గుబ్బిపు మచ్చేందర్ కుటుంబ సభ్యులు ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి, నాగయ్యస్వామి, ప్రవీణ్‌స్వామిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి అధ్యక్షులు గుబ్బిపు సుశీల అంజయ్య, నాయకులు సిందోల్ సంగారెడ్డి, నర్సింలు, మారుతి, ప్రహలాద్, అంజాగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా సేవలు అందిస్తాం



**నాగల్‌గిద్ద, జనవరి 11, ప్రభాతవార్త:** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా పాలన సాగిస్తానని మండల పరిధిలోని గోప్యానాయక్ తండా సర్పంచ్ సంతోష్ రాథోడ్ అన్నారు. గ్రామంలో మరమ్మత్తు దిశలో ఉన్న చేతి పంపును మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో రాందాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావుపై అనుచిత వాఖ్యలు చేస్తే చూస్తు ఉరుకోం బిఆర్ఎస్ నాయకుల హెచ్చరిక



విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**నంగునూర్, జనవరి 11, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుపై అనుచిత వాఖ్యాలు చేస్తే సహించేదిలేదని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్, నంగునూర్ సర్పంచ్ బాల పోశయ్యలు హెచ్చరించారు. నంగునూర్ మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యాదగిరితో పార్టీ ఆ పార్టీ శ్రేణులు చిల్లర మాటలు మాట్లాడుతూ హరీష్‌రావుపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం సిగ్గుచేటన్నారు. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు కృషితోనే నర్మెటలో అయిల్‌ఫాం ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకొని వాస్తవాలు మాట్లాడాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే హోదాలో అయిల్‌ఫాం ఫ్యాక్టరీని సందర్శిస్తే బిఆర్ఎస్ కార్యాలయమా అని మాట్లాడడం సరికాదన్నారు. హరీష్‌రావుపై అనుచిత వ్యాఖ్యాలు చేసి ఫ్లెక్సీని దగ్ధం చేసిన సంఘటనపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మహేందర్‌గౌడ్, ఉప సర్పంచ్ శ్రీధర్‌గౌడ్, యువజన నాయకులు తప్పట పరశరాములు, భిక్షపతి నాయక్, దేవులపల్లి రాజేందర్‌పాల్గొన్నారు.

## అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాల్సిందే




పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు: జనవరి 11, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బల్దియా డివిజన్ల ఏర్పాటులో శాస్త్రీయత లోపించిందని, ఒక లక్ష 20 వేల ఓటర్లు కలిగిన అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం ఇందుకు ఉదాహరణ అని ప్రజల ఆకాంక్షలు, అభిప్రాయలను బలపరుస్తూ వెంటనే మరో రెండు డివిజన్లు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో కిష్టారెడ్డిపేట గ్రామంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సందర్శించారు. వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరిపాలన సౌలభ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలో నూతన డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిందని తెలిపారు. ఈ క్రమంలో పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్, అమీన్ పూర్, బొల్లారం మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేయడంతో పాటు ఆరు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో అభిప్రాయాలు, సర్వేలు నిర్వహించకుండా కేవలం గూగుల్ మ్యాప్స్ ఆధారంగా డివిజన్లను ఏర్పాటు చేయడం అన్యాయమని అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో 1,20,000 ఓటర్లతో పాటు మూడు లక్షల జనాభా ఉండగా కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పరిపాలన వికేంద్రీకరణ, అభివృద్ధి జరగాలంటే 25 వేల నుండి 30 వేల ఓటర్లకు ఒక డివిజన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇప్పటికే ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి, బల్దియా కమిషనర్ కు వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో మరో రెండు నూతన డివిజన్లు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంతో వేలాది మందితో కలిసి హైదరాబాద్ లోని బల్దియా ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం పునరాలించకపోతే సంక్రాంతి తర్వాత మరో మారు సమావేశమై కార్యాచరణ ప్రకటిద్దామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అఖిలపక్ష బృందం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.